క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, జనవరి 11: యువకులు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కడ్తాల్ మండల పరిధిలోని కొండ్రిగానిబోడు తండా గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ సేవ్యాబావోజీ, తల కొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌నర్సు, నర్సింహులు సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నీలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా మైసిగండి గ్రామంలో ఎంపీఎల్-5 క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, శేఖర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, బీచ్యానాయక్, జవహర్‌నాయక్, రాందాస్, రెడ్యా, కిషన్, హీరాసింగ్, అమ్మునాయక్, సాయి, కల్యాణ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న శశిపాల్

చేవెళ్ల రూరల్, జనవరి 11 : ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన పురం శశిపాల్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రం లోని గ్రంథాలయానికి ప్రముఖ కవులు, రచయితలకు చెందిన దాదాపు 80 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత ఫోన్లలో ఎక్కువగా గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు చదివితే సమాజంలో ప్రతి అంశంపై అవగాహన వస్తుందని చెప్పారు.

మైసిగండిలో రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న ఎస్ఐ

భీమయ్య (ఫైల్)

వెంకటయ్య (ఫైల్)

కడ్తాల్, జనవరి 11: మండల పరిధిలోని మైసిగండి గ్రామ సమీపంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ శివప్రసాద్ కథనం ప్రకారం... మాడ్గుల్ మండలం ఇర్విన్ అనుబంధ గ్రామం దిల్‌వార్‌ఖాన్‌పల్లికి చెందిన బావాజీ వెంకటయ్య (45), బావాజీ భీమయ్య (46), శివ... శనివారం రాత్రి బైక్‌పై హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. బైక్ మైసిగండి గ్రామానికి రాగానే, అదే సమయంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన భీమయ్య, శివను చికిత్స నిమిత్తం వెల్దండ మండలంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ భీమయ్య మృతి చెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జాతీయ రహదారిపై ఆందోళన...

మైసిగండి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటయ్య, భీమయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న, దిల్‌వార్‌ఖాన్‌పల్లి గ్రామస్తులు శనివారం కడ్తాల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు భారీగా చేరుకున్నారు. ప్రమాద బాధ్యులను శిక్షించి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ... మృతుల బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న వారితో ఎస్ఐ వరప్రసాద్ మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు.

నందిగామలో సిమెంట్ బల్లాల ఏర్పాటు

నందిగామ, జనవరి11: మండల కేంద్రంలోని ముఖ్య కూడలి బస్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆర్థిక సహకారంతో సిమెంట్ బల్లాలను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రజా సేవకే ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.

వరిసాగులో జాగ్రత్తలు పాటించాలి

పురుగుల, తెగుళ్ల దాడికి ఎండిపోతున్న పంటలు

యాజమాన్య పద్ధతులు పాటించాలంటున్న వ్యవసాయాధికారులు

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 11 : రైతులు సాగు చేసిన వరిపంటకు తెగుళ్లు సోకే అవకాశముందున్నందున సరైన జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. యాసంగి వరిపంటపై తెగుళ్ల బెడద తీవ్రమైంది. సాగునీరు అధికంగా విడుదల అవుతుండడం, బోర్లు, బావుల ఆధారంగా చాలామంది రైతులు వరిపైరును సాగుచేశారు. పైరులో మొదటి నుంచే తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. లేదంటే పైర్లు చీడపీడల ప్రభావానికి గురైతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ముఖ్యంగా వరిపైరును సుడిదోమ, మొగిపురుగు, పాముపొడ, తెగుళ్ల నల్లకంకి తెగులు పైరును ఆశించి నష్టపరుస్తున్నాయి. ఈ సమయంలో రైతులు సమగ్రమైన వ్యవసాయాధికారుల సూచనల మేరకు సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే, తెగుళ్లను సకాలంలో నివారించి మంచి దిగుబడిని సాధించుకోవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. కొన్నిచోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాల్లో పిలక దశలో ఉండగా, వారంరోజులుగా వాతావరణంలో మారిన పరిస్థితులతో కాండం తొలిచే, రెక్కల పురుగు ఆశిస్తున్నది. ఇంకా గుడ్ల సముదాయాలు కనిపిస్తున్నాయి. రెండేండ్లతో పోలిస్తే ఈ ఏడాది పిలకదశలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండగా, నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

- **నారుదశ నుంచే ఆశించే మొగిపురుగు..**

మొగిపురుగు వరి పైరుకు నారుమడి దశ నుంచి పైరు పూర్తిగా గింజపోసుకునే దశ వరకు ఆశిస్తుంది. తల్లి పురుగు ముదురు రంగులో ఉండి. ముందు రెక్కలపై నల్లటి మచ్చలను కలిగి ఉంటుంది. ఈ పురుగులు గోధుమరంగు వెంట్రుకలతో కప్పిన గుడ్లను గుంపులుగా నారుమళ్లలో పెడతాయి. నాటిన పొలంలో అయితే మొక్కలు ఆకుల చివరి భాగాల్లో పెడతాయి. మొక్క పిలకలు తొడిగే దశలో ఈ పురుగు ఆశిస్తే పైరు మొవ్వలు ఎండిపోయి చనిపోతాయి. పురుగు ఆశించిన మొక్కల మొవ్వలు, కంకులును లాగితే అవి తేలికగా బయటకొస్తాయి.

నివారణ చర్యలు..

- పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎర, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకుని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలి.
- పిలక దశలో ఎకరాకు 3 లింగాకర్షక బుట్టలు పెట్టి, అందులో వారానికి బుట్టకు 25-30పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
- పొలంలో గుళికల మందులు వాడితే ఖర్చు ఎక్కువవుతుంది. ఈ క్రమంలో వారంరోజుల ముందు ఎకరాకు సరిపడే నారుమడికి 800గ్రాములు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు లేదా, 600గ్రాముల ఫిప్రోనిల్ 0.3జి గుళికలు వేయాలి.
- ఒకవేల నారుమడిలో వేయకపోతే 15రోజుల వయస్సున్న పిలకదశలో ఉన్న వరిపైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10కిలోలు లేదా, కార్బాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8కిలోలు లేదా, క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి 4 కిలోలు వేయాలి.
- కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే లార్వా దశలో వరిపైరును నష్టపరుస్తున్నట్లు తెలిసింది. అలాంటి ప్రాంతాల్లో క్వినాల్‌ఫాస్ 2మి.లీ, ప్రొఫెనోఫాస్ 2మి.లీ, లేదా కార్టాఫ్‌హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ 2గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

రసాన్ని పీల్చే సుడిదోమ..

పైరును అధికంగా నత్రజనిని అందించడం వలన సుడిదోమ పైరులో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. గోధుమ వర్ణం కలిగిన ఈ సుడిదోమలు వరి దుబ్బుల మొదళ్ల వద్ద నీటిమట్టంపై గుంపులుగా చేరి రసాన్ని పీలుస్తుంటాయి. దీంతో పంట సుడులు, సుడులుగా ఎండిపోతుంది. సుడిదోమను వెంటనే నివారించక పోతే పంటంతా కూడా దీని బారిన పడి పూర్తిగా ఎండిపోయే ప్రమాదముంది.

నివారణ చర్యలు..

- రైతులు ప్రతినిత్యం వరిదుబ్బులు మొదళ్లను గమనిస్తూ ఉండాలి.
- వరిదుబ్బుకు 20కు మించి సుడిదోమలు కనిపిస్తే ప్రతి 2మీటర్లకు 30సెంటీమీటర్ల వెడల్పులో పాయలు తీసిగాలి వెలుతురు దుబ్బులకు తగిలే విధంగా చూడాలి.
- పొలంలో వెంటనే నీటిని తీసి ఆరుతడి పద్ధతిలో పైరుకు నీటిని అందించాలి.
- నత్రజని అధిక మొత్తంలో వాడకుండా తగిన మోతాదులోనే వేసుకోవాలి.
- వరిదుబ్బుకు 20 నుంచి 25వరకు దోమలు ఆశించి ఉంటే ఎకరాకు ఇమిడాక్లోప్రిడ్ 40మిల్లీలీటర్లు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- 50నుంచి 100వరకు దోమలు ఆశించి ఉంటే ఎకరాకు ఒక లీటరు నీటికి 1.5గ్రాములు ఎసిఫేట్ కలిపి మొదళ్ల దగ్గర పడేలా పిచికారీ చేయాలి.
- చిరుపొట్టదశకు దాని వరి పైర్లలో సుడిదోమను గమనిస్తే ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను చల్లుకోవాలి.
- వరిదుబ్బులకు 100నుంచి 200వరకు సుడిదోమలు ఆశించినట్లయితే ఒక లీటరు నీటికి ఎసిఫేట్ 2 గ్రాములు, డైక్లోరోపాస్ ఒక మిల్లీలీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- దోమ ఉధృతి తీవ్రంగా ఉంటే బుప్రోజిన్ ఒక లీటరు నీటికి 1.5మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేయాలి.

గడ్డిద్వారా వ్యాపించే పాముపొడ..

పాముపొడ తెగులు సోకిన వరిమొక్కలపై పొడలు, పొడలుగా మచ్చలు ఏర్పడతాయి. గట్లపై ఉండే గడ్డివలన ఈ తెగులు వరిపంటకు వ్యాపిస్తుంది. నత్రజనిని అధిక మోతాదులో వాడటం వలన కూడా ఈ తెగులు వరిపంటలో వ్యాప్తి చెందుతుంది.

నివారణ చర్యలు..

- ముందుగా పొలంలో గట్లపై ఉన్న గడ్డిని కోసివేసి గట్లను శుభ్రంగా ఉంచుకోవాలి.
- తెగులు ఉధృతిని బట్టి ఒక లీటరు నీటికి ప్రోపికోనజోల్1మిల్లీలీటరు లేదా హెక్సాకోనజోల్ లేదా వాలిడా మైసిస్2 మిల్లీలీటర్ల చొప్పున పైరంతా బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలి.
- వరిపైరు గింజ పోసుకునే దశలో తెగులు ఉధృతి పెరిగితే గింజలు పాలుపోసుకోకుండా నల్లగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి తక్షణమే తెగులును నివారించే చర్యలు చేపట్టాలి.

నల్లకంకి తెగులుతో పంటకు అధిక నష్టం..

వరిపంటకు నల్లకంకి తెగులు సోకితే 30శాతం వరకు పంటదిగుబడిని నష్టపోవాల్సి వస్తుంది. అంతేకాకుండా గింజ నాణ్యత కూడా బాగా తగ్గిపోతుంది. ఈ తెగులు కంకినల్లి అనే పురుగు నుంచి వస్తుంది. ఇవి ఆకు మట్టలలోను, ఆకు మధ్య ఈనెలలోనూ గుంపులుగా నివసిస్తాయి. ఇవిచాలా సూక్ష్మంగా ఉంటాయి. రైతులు వీటిని వెంటనే అంత సులభంగా గుర్తించలేరు. సూక్ష్మదర్శిని ద్వారా మాత్రమే కంకినల్లులను స్పష్టంగా చూడగలం. ఇవి పంట పిలక దశలో ఆకు ఈనెలలో, మట్టలలో వృద్ధి చెందుతాయి. ఈ కంకినల్లి పంట పూతదశలో, పంట గింజ పాలుపోసుకునే దశలో గింజలను ఆశించి పంటను బాగా నష్టపరుస్తాయి. పంటను కంకినల్లి ఆశించినప్పుడు తొలి దశలోనే ఆకుల మధ్య ఈనెలపై, ఆకుల మట్టలపై, కాండం మీద ముదురు గోధుమనుంచి నల్లటి మచ్చలు ఏర్పడతాయి.

నివారణ చర్యలు..

- పంటను కంకినల్లి ఆశించకుండా ఉండాలంటే కలుపు మొక్కలు పొలంలోనూ, గట్లమీద లేకుండా చూసుకోవాలి.
- నత్రజని ఎరువులను తగిన మోతాదులో దఫాలు, దఫాలుగా వేసుకోవాలి.
- కంకినల్లిని కంటితో గమనించలేము. కాబట్టి ఆకుల మధ్య ఈనెల, ఆకు మట్టలపై, కాండంపై గోధుమ నలుపురంగు మచ్చలు గమనించినప్పుడే కంకినల్లి ఆశించినట్లుగా గుర్తింపు నివారణ చర్యలు చేపట్టాలి.
- పొలంలో కంకినల్లి ఆశించిన లక్షణాలు కనిపించగానే డైకోపాల్ 5మిల్లీలీటర్లు, ప్రొపినోపాస్ 2మిల్లీలీటర్లను ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- 15రోజుల వ్యవధిలో రెండుసార్లు మందును మార్చి పిచికారీ చేయాలి.
- కంకినల్లి బాగా ఆశించే ప్రాంతాల్లో పంటను కోసిన తరువాత వరి మొదళ్లు లేకుండా సమూలంగా నాశనం చేయాలి.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

వరిపంటను ఆశించిన తెగుళ్లు, పురుగులను రైతులు మొదట్లోనే గుర్తించాలి. ఇప్పటికే పంటల వివిధ రకాల కూరగాయల పంటలతో పాటు ముఖ్యంగా వరిసాగుపై రైతులకు అవగాహన కల్పించాం. వరిపంటకు ఎలాంటి తెగుళ్లు సోకినా రైతులు నేరుగా డీలర్లను ఆశ్రయించకుండా వ్యవసాయాధికారులను ఆశ్రయించాలని, అనంతరం అధికారులు పంటలకు సోకిన తెగుళ్లను పరిశీలించిన తరువాత వారికి సూచనల మేరకు మందులను వేసుకుని పంటలను సాగుచేసుకోవాలి. వ్యసాయాధికారుల సూచనలు, సలహాలను రైతులు తప్పనిసరిగా పాటించాలి.

- శ్రవణ్‌కుమార్, ఏఈవో ఇబ్రహీంపట్నం

పెద్దఅంబర్‌పేట వద్ద ట్రాఫిక్ జామ్ దృశ్యం

హైవేపై రద్దీ

పెద్దఅంబర్‌పేట, జనవరి 11: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే వాహనాలతో పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి కిక్కిరిసింది. శనివారం తెల్లవారుజాము నుంచే వాహనాలు బారులు తీరాయి. పెద్దఅంబర్‌పేటలోని ఫ్లైఓవర్లు తెరుచుకోవడంతో వాహనాలు దూసుకుపోయాయి. ఓఆర్ఆర్ దగ్గర వాహనాలు కొంచెం నెమ్మదించడంతో రద్దీ కనిపించింది. రాత్రి వరకు వాహనాల రద్దీ కొనసాగింది.

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పండుగ వేళ ల్లో జాగ్రత్తలు పాటించాలి

షాబాద్ సీఐ కాంతారెడ్డి

పోలీసుల సూచనలు పాటించాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నివాసముండే వివిధ ప్రాంతాల ప్రజలు సంక్రాంతి పండుగకు ఊరెళ్లేవారు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారమివ్వటంతో పాటు టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులో ఉంచుకుని సమాచారమివ్వాలన్నారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని డీవీఆర్‌ని రహస్య ప్రదేశాల్లో భద్రపర్చుకోవాలి. మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశముంటుంది. అనుమానితులు కనబడితే 100కు డయల్ చేయాలి, లేదా రాచకొండ పోలీసు కంట్రోల్‌రూం 8712662666లేదా మా వాట్సప్ నంబర్ 8712662111కు డయల్ చేయాలని సూచించారు.

షాబాద్, జనవరి 11: సంక్రాంతి పండుగకు ఊరెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగకు ఊరెళ్లే ప్రజలు మీ ఇంటిపై నిఘా ఉంచమని, అనుమానాస్పదంగా ఉంటే మిమ్మల్ని అప్రమత్తం చేయమని ఇరుగు పొరుగు వారికి తెలియజేయాలన్నారు. సీసీ కెమెరాలను అమర్చుకుని నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఏదైనా అత్యవసర సమయాల్లో డయల్ 100కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షాబాద్ పోలీస్‌స్టేషన్ నంబర్లు 8712663456/8712684653, ఇన్‌స్పెక్టర్ నంబర్ 9440627257కు సమాచారం అందించాలని సూచించారు.

వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

కడ్తాల్: మండల కేంద్రంలో నిర్వహించిన ఓబన్న జయంతిలో పాల్గొన్న వడ్డెర సంఘం నాయకులు

అధికారికంగా జయంతి నిర్వహించాలి

ఆమనగల్లు : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని వడ్డేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డేర సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేశ్, శంకర్, రాజు, వెంకటేశ్, గణేశ్, శ్రీనివాస్, నర్సింహ, శ్రీనివాస్, లక్ష్మయ్య, పెద్దయ్య, శ్రీనివాస్, రాఘవేందర్, నిరంజన్, అశోక్, రామకృష్ణ, వెంకటేష్, తిరుపతి, మురళీమోహన్, రాము, శివ రామ్, శివ, శ్రీను, రాజు, బాలు, సాయి పాల్గొన్నారు.

ఆమనగల్లు : వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న వడ్డేర సంఘం నాయకులు

కడ్తాల్, జనవరి 11: తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మండల వడ్డెర సంఘం నాయకులు అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఓబన్న చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న చూపిన తెగువ నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింహ, కృష్ణయ్య, పాండు, రవి, భీమయ్య, నాగరాజు, వెంకటేశ్, గోపాల్, చెన్నయ్య, శ్రీశైలం ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్

కడ్తాల్, జనవరి 11: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వీపీఎల్-11 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ టోర్నమెంట్‌లు దోహదపడుతాయని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు ఆయన జర్సీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రెహమాన్, ఎంఏసీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ ఆజీజ్, క్రికెటర్ విష్ణువర్ధన్, నాయకులు నరేందర్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, శ్రీనివాసులు, సుదర్శన్, ఆరీఫ్, రాజు, రషీద్, సుధాకర్, అబ్బాస్, యాదగిరి, ఖయ్యూం, రాఘవేందర్, శ్రీరామ్, ప్రసాద్, విజయ్‌కుమార్, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కడ్తాల్, జనవరి 11: తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసాల ముత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు... శనివారం ముత్తమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలు, మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్ రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో శ్రీశైలంగౌడ్, మోహన్‌రెడ్డి, తిరుపతి, మల్లేశ్, మధు, మహేశ్, లక్ష్మయ్య, యాదయ్య ఉన్నారు.

కుంగ్ ఫూ మాస్టర్‌కు అవార్డు ప్రదానం

పురస్కారాన్ని అందుకుంటున్న మాస్టర్ ఎండీ అహ్మద్‌ఖాన్

షాద్‌నగర్‌టౌన్, జనవరి 11: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నంది పురస్కారాల మహోత్సవ కార్యక్రమంలో షాద్‌నగర్ చెందిన కుంగ్ ఫూ మాస్టర్ ఎండీ అహ్మద్ ఖాన్ నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. కుంగ్ ఫూ, మార్షల్ ఆర్ట్స్ విద్యలో చేస్తున్న కృషికిగాను కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌వారి సౌజన్యంతో అవార్డు పురస్కారాన్ని అందుకోవడం జరిగిందన్నారు.

మోటర్ సైకిల్ దగ్ధం

ద్విచక్ర వాహనాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మాడ్గుల, జనవరి11: మండల పరిధిలోని ఇర్విన్ గ్రామానికి చెందిన బూడిద గోవింద్ ద్విచక్ర వాహనాన్ని శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి తగులబెట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ జగదీశ్ తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

దేవాలయాభివృద్ధికి విరాళం

కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో శరత్‌చంద్రబాబు

షాద్‌నగర్‌టౌన్, జనవరి 11: షాద్‌నగర్ పట్టణంలోని హాజిపల్లిరోడ్డు విజయనగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయాభివృద్ధికి రిటైర్డ్ ఎంపీడీవో దండు శరత్‌చంద్రబాబు, వ్యాపారి దండు శ్రీనివాస్ రూ. 51వేలను శనివారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శరత్‌చంద్రబాబును దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ జగదీశ్వర్, కమిటీ సభ్యులు, స్థానికులు బాలగోపాల్, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్, పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

చేవెళ్లటౌన్, జనవరి 11: నిషేధితమైన చైనా మాంజా విక్రయిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎస్సై సంతోశ్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో గాలిపటాలు విక్రయించే దుకాణాలను ఎస్సై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చైనా మాంజా వాడడం వల్ల చిన్నపిల్లలకు చేతులు కోసుకుపోవడం లేదా ప్రాణాలు పోయే ప్రమాదముందన్నారు. పక్షులకు ఇతర జంతువులకు హాని జరుగుతుందన్నారు. చేవెళ్లలోని పలు దుకాణాలను తనిఖీ చేయగా, నిషేధిత చైనా మాంజాను అమ్ముతుండంతో వారి వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకొని వారిపై చేవెళ్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై రిలే నిరాహార దీక్షలు

చేవెళ్ల రూరల్, జనవరి 11 : శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిలాదాఖాలా భూముల ఆక్రమణలపై రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీలు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖాలా సర్వే నెంబర్ 633 నుంచి 644 వరకు భూములను అన్యాయంగా ఆక్రమించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక లంబాడ గిరిజన నాయకులు, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు రా